క్లుప్తంగా

ఆలయంలో ప్రత్యేక పూజలు


బోనాలతో గుడి చుట్టూ మహిళల ప్రదక్షిణలు

హనుమంతునిపాడు: మండల పరిధి ముప్పళ్లపాడులో బాల త్రిపుర సుందరి సంఘ మేశ్వర ఆలయంలో ఆషాడ మాసం సందర్భంగా సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు ప్రత్యేక పొంగళ్లు ఏర్పాటు చేశారు. బోనాలు ఎత్తుకోని మహిళలు సంఘమేశ్వర ఆలయం చుట్టూ ప్రదక్షణలు చేసి అమ్మవారికి సమర్పించారు.

సీఐ హజరత్తయ్యకు సన్మానం



సీఐ హజరత్తయ్యను సత్కరిస్తున్న ఎస్సైలు

సింగరాయకొండ: ఆంధ్రప్రదేశ్ పోలీసు అధికారుల సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎంపికైన సీఐ సీహెచ్ హజరత్తయ్యను సోమవారం సర్కిల్ కార్యాలయంలో ఎస్సైలు ఘనంగా సత్కరించారు. గతంలో జిల్లా, రాష్ట్రస్థాయిల్లో ఎన్నో పదవులు పొంది పోలీసుల సంక్షేమానికి హజరత్తయ్య కృషి చేశాడని కొనియాడారు. ఎస్సైలు బి.మహేంద్ర, నాగమల్లేశ్వరరావు, బి.మహేంద్ర, మాచర్ల, సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సంక్షేమమే యూటీఎఫ్ లక్ష్యం


సభ్యత్వ నమోదులో యూటీఎఫ్ నాయకులు

కనిగిరిరూరల్: ఉపాధ్యాయుల సంక్షేమమే యూటీఎఫ్ లక్ష్యమని ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మండల ప్రధాన కార్యదర్శి పట్నం నరసింహారావు అన్నారు. యూటీఎఫ్ సభ్యత్వ నమోదులో భాగంగా మండలంలోని పలు పాఠశాలల్లో సోమవారం పర్యటించారు. రమణారెడ్డి, ఎం రాము, రుషేంద్ర, యు రమణయ్య, పీఎం రసూల్, వై వెంకటరెడ్డి, కాశయ్య, ఖాజా హుస్సేన్, పూర్ణ, ఎంవీ నారాయణ, ఎం కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోగులకు అన్నదానం


రోగులకు భోజనం అందచేస్తున్న స్నేహ హస్తం సభ్యులు

కనిగిరిరూరల్: స్నేహ హస్తం చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు అన్నదానం చేశారు. ట్రస్టు కన్వీనర్ సుధీర్ బాబు మాట్లాడుతూ స్నేహ హస్తం సంస్థ ఆధ్వర్యంలో ప్రతి సోమవారం అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు. వైద్యశాల సిబ్బంది, ట్రస్ట్ సభ్యులు, ఎస్కే మీరా మొహిద్దీన్, శ్రీనివాసులు, శ్రీనివాసులు, ప్రసన్న, మోహన్‌కుమార్ పాల్గొన్నారు.

45 మందికి వైద్య పరీక్షలు


నందనవనంలో వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

హనుమంతునిపాడు: ఇంటింటికీ వైద్య పరీక్షల్లో భాగంగా సోమవారం నందనవనంలో నిర్వహించిన వైద్య శిబిరంలో45 మందికి పరీక్షలుచేశారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ఇంటికి వెళ్లి పరీక్షలు నిర్వహించారు. అనంతరం గర్భిణులు, బాలింతలకు రక్త పరీక్షలు, బీపీ, సుగర్ పరీక్షలు చేశారు. వైద్యులు డాక్టర్ లక్ష్మీ భార్గవి, సిబ్బంది పాల్గొన్నారు.

మైనర్లు ద్విచక్ర వాహనాలు నడపరాదు


మైనర్లకు కౌన్సెలింగ్ ఇస్తున్న ఎస్సై అనూక్

పొన్నలూరు: మైనర్లు ద్విచక్ర వాహనాలు నడుపుతూ పట్టుబడితే చర్యలు తప్పవని ఎస్సై అనూక్ హెచ్చరించారు. పొన్నలూరు బస్టాండ్ సెంటర్‌లో సోమవారం వాహనాలు తనిఖీ చేపట్టి అనుమతి పత్రాలతో పాటు, హెల్మెట్ లేకుండా ప్రయాణం చేస్తున్న వారికి జరిమానా విధించారు. బైక్‌లు నడుపుతున్న మైనర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు. చిన్న వయస్సులో వాహనాలు నడిపి ప్రమాదాల బారీన పడవద్దని సూచించారు.


167బీ జాతీయరహదారి సమీపంలో గుంతలతో ఉన్న ఉప్పలపాడు రోడ్డు


ఉప్పలపాడు బ్రిడ్జి సమీపంలో దెబ్బతిన్న రోడ్డు

ప్రయాణం..నరకప్రాయం

- అధ్వానంగా ఉప్పలపాడు రోడ్డు
- పట్టించుకోని పాలకులు, అధికారులు
- ఇబ్బందులు పడుతున్న పలు గ్రామాల ప్రజలు

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని ఉప్పలపాడు రోడ్డు గుంతలమయంగా మారింది. దీంతో ఆ రోడ్డుపై ప్రయాణం నరకప్రాయాన్ని తలపిస్తోంది. కనీస మరమ్మతులు చేయకపోవడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సీఎస్ పురం సమీపంలో డీజీపేటకు వెళ్లే 167బీ జాతీయ రహదారి నుంచి ఉప్పలపాడు వరకు సుమారు 5 కిలో మీటర్లు ఉండే ఈ రోడ్డు అడుగుకు ఒక గుంతతో ప్రయాణం నిత్యం ప్రమాదంగా మారింది. ప్రతిరోజు ఈ మార్గంలోనే ఉప్పలపాడు నుంచి మండల కేంద్రమైన సీఎస్‌పురం హైస్కూల్‌కు, జూనియర్ కళాశాలకు, డిగ్రీ కళాశాలకు విద్యార్థులు ఆటోలు, స్కూల్‌వ్యాన్‌లలో, వివిధ పనుల నిమిత్తం ప్రజలు, రైతులు ఆటోలు, ద్విచక్రవాహనాల్లో, ట్రాక్టర్లలో ప్రయాణిస్తుంటారు. గుంతల రోడ్డుతో వాహనాల్లో ప్రయాణించే సమయంలో కుదుపులతో ప్రజలు అల్లాడుతున్నారు. ఈ రోడ్డు గుండా నిత్యం మండలంలోని ఆనికాలపల్లి, నల్లమడుగుల, గుంతచెన్నంపల్లి, రేగులచెలక, గణేషునిపల్లి గ్రామాల ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. కూటమి ప్రభుత్వం వచ్చి 13 నెలలు దాటినా పీఐయూ వర్క్స్‌కింద ఈరోడ్డును అటు పాలకులు గానీ, అధికారులు గానీ పట్టించుకున్న దాఖలాలు లేవు. కనీసం గుంతలకు మరమ్మతులు చేసిన దాఖలాలు కూడా లేకపోవడంతో ప్రజలు పడే అవస్థలు అన్నీ ఇన్నీకావు. తక్షణం రోడ్డుపై ఉన్న గుంతలకు ప్యాచింగ్‌లు అయినా వేయించి ప్రయాణికుల ఇక్కట్లు తీర్చాలని ప్రజలు కోరుతున్నారు.

రోడ్డు వేసేందుకు ప్రతిపాదనలు పంపాం

ఉప్పలపాడు రోడ్డు గుంతలో ఉంది. దీనిని మరమ్మత్తులు, కొత్తగా వేసేందుకు, అదేవిధంగా మండలంలోని వి.బైలు, రామాపురం రోడ్డులను వేసేందుకు ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరైన వెంటనే ఉప్పలపాడు, రామాపురం, వి.బైలురోడ్లును పూర్తిస్థాయిలో మరమ్మత్తులు, అవసరమైనచోటకొత్తగా రోడ్డువేసి సమస్యను పరిష్కరిస్తాం.

– ఎలీషా, పీఐయూ వర్క్స్


167బీ జాతీయ రహదారికి వెళ్లే రోడ్డులో దెబ్బతిన్న రోడ్డు


ఉప్పలపాడు గ్రామంవద్ద దెబ్బతిన్న రోడ్డు

చంద్రబాబు మోసాలను ఎండగడదాం

- కూటమి ప్రభుత్వం మోసాలను ఇంటింటికీ తీసుకెళ్దాం
- జగనన్న పాలనలోనే రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి
- సంక్షేమం, అభివృద్ధి గాలికొదిలేసిన బాబు సర్కార్
- వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ


క్యూ ఆర్ కోడ్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దద్దాల నారాయణ, నేతలు

పీసీపల్లి: అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీని కూటమి ప్రభుత్వం సక్రమంగా అమలు చేయలేదని వైఎస్సార్ సీపీ కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ ధ్వజమెత్తారు. బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ..రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టోపై విస్తృత స్థాయి సమావేశం సోమవారం పార్టీ మండల కన్వీనర్ గోపవరపు బొర్రారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా దద్దాల నారాయణ మాట్లాడుతూ హామీలు అమలు చేయకుండా ప్రశ్నించే గొంతులను నొక్కుతూ అక్రమ కేసులతో చంద్రబాబు ప్రభుత్వం ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తుందన్నారు. చంద్రబాబు మోసపూరిత రాజకీయాలను ప్రజలంతా గమనిస్తున్నారని, తగిన సమయంలో బుద్ధి చెబుతారన్నారు. అక్రమ కేసులకు వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు భయపడే ప్రసక్తే లేదన్నారు. చంద్రబాబు మోసాలను ప్రతి ఇంటికీ వివరించి ప్రజలనుచైతన్యవంతులను చేయాలని పిలుపునిచ్చారు. ఇచ్చిన హామీల్లో 99 శాతం అమలు చేసి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చరిత్ర సృష్టించారన్నారు.

కానీ చంద్రబాబు మాత్రం అధికారంలోకి రాక ముందు కల్లబొల్లి మాటలు చెప్పి గద్దెనెక్కిన తరువాత ప్రజలను నిలువునా మోసం చేస్తున్నాడని మండిపడ్డారు. లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ నిధి, అన్నదాత సుఖీభవ ఇలా ఒక్క పథకాన్నీ కూడా అమలు చేయలేదన్నారు. నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి కూటమి ప్రభుత్వాన్ని ఎదిరించాలని పిలుపునిచ్చారు. అనంతరం మండల నాయకులతో కలిసి బాబు ష్యూరిటీ –మోసం గ్యారంటీ ×క్యూఆర్ కోడ్ ఆవిష్కరించారు. అనంతరం దద్దాల నారాయణను మండల నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ పెద్దిరెడ్డి లక్ష్మీ కాంత ఓకే రెడ్డి, ఉపాధ్యక్షుడు యేరువ నరసింహ చౌదరి, ఎంపీటీసీ భూమిరెడ్డి కొండారెడ్డి, మూల నారాయణరెడ్డి, ఆవుల భాస్కరరెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, కటికల వెంకటరత్నం, సైకం ఏడుకొండలురెడ్డి, యూత్ అధ్యక్షుడు మేకల మాల్యాద్రి, సర్పంచులు మోత్కూరు నరేంద్ర, మూలె రాజశేఖరరెడ్డి, పరిమి వెంకట్రావు, తాళ్లూరి మరియమ్మ, నల్లగంగుల శ్రీను, షేక్ నజీర్, మచ్చా మాలకొండయ్య, ఎంపీటీసీ గుంటగాని భాస్కర్, మైలా రమణమ్మ, నాయకులు శీలం సుదర్శన్, ఉండేలా వెంగళరెడ్డి, చీమల బ్రహ్మారెడ్డి, బద్దెల లక్ష్మీరెడ్డి, పరుచూరి రమేష్, రేగుల బాలయ్య, పరిమి వెంకటేశ్వర్లు, చెన్నుపాటి వెంకట్రావు, కొండ్రు నరసింహం, పిచ్చిరెడ్డి, గుజ్జులు బాలి నర్సారెడ్డి, పిల్లి అంజిరెడ్డి, లక్ష్మి రెడ్డి, అత్యాల ఇస్సాక్, తోడేటి నాగేశ్వరరావు, ఓబుల్ రెడ్డి, కోడూరి కొండారెడ్డి, గుంటగాని గంగయ్య, గుమ్మల్ల కోటయ్య, అంకబాబు,సంగటి కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


వైఎస్ఆర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న దద్దాల, నాయకులు

అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు


గోగులపల్లెలో మద్యం దుకాణాన్ని తనిఖీచేస్తున్న ఎక్సైజ్ సీఐ విజయభాస్కర్‌రావు

సీఎస్‌పురం(పామూరు): ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే మద్యం విక్రయించాలని, అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని కనిగిరి ఎక్సైజ్ సీఐ విజయభాస్కర్‌రావు అన్నారు. సీఎస్‌పురంలోని మద్యం దుకాణాన్ని, మండలంలోని గోగులపల్లె మద్యం దుకాణాన్ని సోమవారం ఆయన ఆకస్మికక తనిఖీ చేసి రికార్డులు పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక ధరలకు మద్యం విక్రయించినా, బెల్ట్ దుకాణాలద్వారా మద్యం విక్రయాలు జరిపినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మద్యం దుకాణాల నిర్వహణలో సమయపాలన పాటించాలన్నారు.

కారుని ఢీకొన్న లారీ


ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు వెనుక భాగం

టంగుటూరు: కారును వెనుక నుంచి లారీ ఢీకొన్న ప్రమాదంలో కారు వెనుక భాగం నుజ్జు నుజ్జు కాగా అందులోని ప్రయాణికుడికి గాయాలయ్యాయి. ఈ సంఘటన మండలంలోని తూర్పు నాయుడుపాలెం సమీపంలోని జాతీయ రహదారిపై సోమవారం జరిగింది. వివరాల్లోకి వెళితే.. అరుణాచలం నుంచి మచిలీపట్నం ఆరుగురు ప్రయాణికులతో వెళ్తున్న కారు తూర్పునాయుడుపాలెం సమీపంలోని హెచ్‌పీ పెట్రోల్ బంక్ సమీపంలోకి వచ్చిన తర్వాత ప్రమాదం జరిగింది. క్షతగాత్రున్ని చికిత్స నిమిత్తం 108లో ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

ప్రజావేదికకు 5 అర్జీలు

హనుమంతునిపాడు: స్థానిక రెవెన్యూ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావేదికకు 5 అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ షేక్ నాగూల్ మీరా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందనవనం రెండు, తిమ్మారెడ్డిపల్లి, చెరువుకొమ్ముపాలెం, వాలిచర్ల నుంచి భూ సమస్యలపై అర్జీలు వచ్చాయన్నారు.

సీపీఐ మహాసభలను జయప్రదం చేయండి

పామూరు: సీపీఐ రాష్ట్ర 28వ మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు సయ్యద్ మౌలాలి పేర్కొన్నారు. స్థానిక గుజ్జుల యల్లమందారెడ్డి భవన్‌లో సోమవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సీపీఐ రాష్ట్ర 28వ మహాసభలు ఆగస్టు 20 నుంచి 25వ తేదీ వరకు ఒంగోలులో జరుగుతాయన్నారు. మహాసభలకు సీపీఐ నాయకులు, కార్యకర్తలు వేలాదిగా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

రేపు సామాజిక తనిఖీ ప్రజావేదిక

సింగరాయకొండ: ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ ప్రజావేదిక ఈ నెల 16న స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ డి.జయమణి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 7వ తేదీ నుంచి 15వ తేదీ వరకు గ్రామాల్లో సామాజిక తనిఖీ బృందం పర్యటించి గ్రామసభలు నిర్వహించిందని, ఆ వివరాలను ప్రజావేదికలో చర్చిస్తామన్నారు.

లావాదేవీలపై అవగాహన అవసరం


శిక్షణలో మాట్లాడుతున్న ఏపీఎం, మాస్టర్ ట్రైనీ

సీఎస్‌పురం(పామూరు): లోకోస్ యాప్ లావాదేవీలపై అకౌంటెంట్లు, వీఓలు పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని స్టేట్ సీఆర్‌పి మొబీనా, జి.ఈశ్వరి అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో కనిగిరి, సీఎస్‌పురం, పామూరు మండలాల అకౌంటెంట్‌లు, వీఓఏలకు శిక్షణ నిర్వహించారు. సంఘాలు, గ్రామ సంఘాలు, మండల సమాఖ్యల లావాదేవీలు ఎలా నమోదు చేయాలి, నమోదు సమయంలో ఎదురైన ఇబ్బందుల పరిష్కారంపై శిక్షణ నిచ్చారు. ఏపీఎంలు ఎం లక్ష్మీనారాయణ, పామూరు జి.విద్యాసాగర్, అశోక్, సీసీలు పాల్గొన్నారు.

బీసీ మహిళపై దాడి హేయమైన చర్య

కొండపి: ఉమ్మడి కృష్ణా జిల్లా జెడ్పీ చైర్ పర్సన్, బీసీ సామాజిక వర్గానికి చెందిన ఉప్పాల హారిక, ఆమె భర్త రాముపై టీడీపీ మూకల దాడి అత్యంత హేయమైన చర్య అని వైఎస్సార్ సీపీ బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడుయామవరపు వీర వసంతరావు ఒక ప్రకటనలో ఖండించారు. టీడీపీ రౌడీలు విచక్షణ రహితంగా మారణాయుధాలతో దాడి చేయడం చూస్తుంటే రాష్ట్రంలో శాంతి భద్రతల రక్షణ ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. ఆమెకు రక్షణ కల్పించాల్సిన పోలీసులు సైతం వేడుకగా చూస్తూ ఉండడం అత్యంత దురదృష్టకరమన్నారు. వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వంలో మహిళలకు, బీసీలకు ఎన్నో ఉన్నత పదవులు ఇచ్చి గౌరవించారన్నారు. కానీ చంద్రబాబు ప్రభుత్వం మాత్రం మహిళలపై దాడి చేసే హీన సంస్కృతిని ప్రోత్సహించడం దారుణమని, భవిష్యత్‌లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు.

మధ్యవర్తిత్వంపై అవగాహన అవసరం


మాట్లాడుతున్న జడ్జి బి.రూపశ్రీ

కనిగిరిరూరల్: మధ్యవర్తిత్వంపై న్యాయవాదులు, పోలీసులు, పారాలీగల్ వలంటీర్లు, ప్రజలు అవగాహన కల్గి ఉండాలని కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జడ్జి బి.రూపశ్రీ అన్నారు. రాష్ట్ర, జిల్లా న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల మేరకు దేశం కోసం మధ్యవర్తిత్వం పై ఈ నెల 10 నుంచి 16వ తేదీ వరకు అవగాహన, ప్రచార కార్యక్రమాలు జరుగుతున్నాయి. అందులో భాగంగా సోమవారం కనిగిరి కోర్టు ప్రాంగణంలో మధ్యవర్తిత్వంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ మధ్యవర్తిత్వ పాత్ర, వాటి వల్ల కలిగే ప్రయోజనాలు ఆవశ్యకత, వంటి అంశాలపై అవగాహన కల్పించారు. బార్ అసోసియేషన్ సభ్యులు, పోలీస్ సిబ్బంది, పారాలీగల్ వలంటీర్లు, వివిధ బ్యాంక్‌ల ప్రతినిధులు, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి


కమిషనర్‌కు వినతిపత్రం అందచేస్తున్న సీఐటీయూ నాయకులు

కనిగిరిరూరల్: మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కమిషనర్ పి.కృష్ణమోహన్‌రెడ్డికి సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకుడు పీసీ కేశవరావు మాట్లాడుతూ ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల సమస్యలను విస్మరిస్తోందని ధ్వజమెత్తారు. మూడు మాసాలుగా కార్మికుల సమస్యలపై పోరాటం చేస్తుంటే పట్టించుకోకపోవడాన్ని తీవ్రంగా మండిపడ్డారు. కార్మికులకు జీఓ నం. 36 ప్రకారం వెంటనే జీతాలు పెంచాలని, కేటగిరిల నిర్ణయంలో జరిగిన పొరపాట్లను సరిదిద్దాలని, 17రోజుల సమ్మె కాలపు ఒప్పందాలు, రిటైర్డుమెంట్ బెనిఫిట్స్ కల్పించాలని, వయో పరిమితి 62 ఏళ్లకు పెంచి గ్రాడ్యూటీ చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మిక సంఘ నాయకులు సుబ్రహ్మణ్యం, చందు, ప్రసన్న, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

327 పొగాకు బేళ్ల తిరస్కరణ


కొండపిలో వేలం నిర్వహిస్తున్న అధికారులు

కొండపి: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో సోమవారం ఒక్కరోజే 327 పొగాకు బేళ్లు తిరస్కరణకు గురయ్యాయి. నిన్న మొన్నటి వరకు రెండు వందలకు పైగా బేళ్లు తిరస్కరణకు గురి కాగా సోమవారం 300కు పైగా బేళ్లు తిరస్కరణకు గురి కావడంతో రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వేలానికి క్లస్టర్ పరిధిలోని ధర్మవరం, కోయవారిపాలెం, ముక్కోడిపాలెం, తాటాకులపాలెం, వెంకటకృష్ణాపురం గ్రామాలకు చెందిన రైతులు 1124 బేళ్లను తీసుకురాగా 797 బేళ్లను కొనుగోలు చేసి 327 బేళ్లను తిరస్కరించారు. గరిష్ట ధరరూ.280, కనిష్ట ధర రూ.160, సరాసరి రూ.220.39గా నమోదైంది. వేలంలో 21 కంపెనీలు పాల్గొన్నాయి.

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో సోమవారం నిర్వహించిన వేలంలో 186 పొగాకు బేళ్లు తిరస్కరణకు గురయ్యాయి. వేలం కేంద్రానికి జమ్ములపాలెం, తుమాడు గ్రామాలకు చెందిన రైతులు 865 బేళ్లను తీసుకురాగా 679 బేళ్లను కొనుగోలు చేసి 186 బేళ్లను తిరస్కరించారు. గరిష్ట ధర రూ.280, కనిష్ట ధరరూ.160, సరాసరి ధర రూ.220.75గా నమోదైంది. వేలంలో 25 మంది వ్యాపారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ


విద్యార్థులకు సామగ్రి అందజేస్తున్న హెచ్‌ఎం, దాతలు

సీఎస్‌పురం(పామూరు): మండలంలోని సి.నాగులవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల పూర్వ విద్యార్థి కోమటిగుంట్లకు చెందిన బెల్లంకొండ ఖాజామస్తాన్, నాగూర్‌బీ దంపతులు 250 మంది విద్యార్థులకు విద్యా సామగ్రి అందజేశారు. ముళ్లపాడు ప్రాథమిక పాఠశాలలో గ్రామానికి చెందిన దాతలు గుడిపాటి వెంకటరెడ్డి, లక్ష్మిరెడ్డి, ఆర్థిక సాయంతో 60 మందికి పలకలు, కాపీరైటింగ్‌బుక్స్ పంపిణీచేశారు. కార్యక్రమంలో హెచ్‌యం బుడాల డేవిడ్, జవంగుళ వెంకట్రావు, కిరణ్‌కుమార్, మాజీ సర్పంచ్ గుంటిమడుగు శ్రీనివాసులు, జి.రామిరెడ్డి, పి.వెంకటనారాయణరెడ్డి, వి.వెంకటరెడ్డి, బి.వెలుగొండారెడ్డి, మస్తాన్, శ్రీను, పరిపూర్ణాచారి, మాదిరెడ్డి కోటిరెడ్డి, బి.యర్రారెడ్డి, దర్శి వెంకటరాజా, తోట లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు చెన్నయ్య, గాంధీ, రామకృష్ణ పలువురు పాల్గొన్నారు.

పలువురిని పరామర్శించిన దద్దాల


నరసింహారెడ్డిని పరామర్శిస్తున్న దద్దాల, నేతలు

పీసీపల్లి: మండల పరిధిలోని పెద్ద యిర్లపాడుకు చెందిన రిటైర్డు టీచర్ అలవల నరసింహారెడ్డి అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి దద్దాల నారాయణ ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. అదే గ్రామానికి చెందిన మాల్యాద్రి అనారోగ్యంతో బాధపడుతుండటంతో పరామర్శించి రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గోపవరపు బొర్రారెడ్డి, జెడ్పీటీసీ లక్ష్మీ కాంతం, పెద్దిరెడ్డి ఓకే రెడ్డి, భూమిరెడ్డి కొండారెడ్డి, నరసింహారావు, భాస్కర్ బాబు, పిచ్చిరెడ్డి, వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ రవణమ్మ, సరస్వతి, గోపిరెడ్డి రోశిరెడ్డి, జానకీరామయ్య, గోపిరెడ్డి మాలకొండయ్య, రమణారెడ్డి, లంకిరెడ్డి సుబ్బయ్య, మేకల మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.